ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి : నవీన్

పాదయాత్రను ప్రారంభిస్తున్న మలిదశ ఉద్యమకారులు

పాలకవీడు, జనవరి 7 : మలిదశ ఉద్యమ కారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెర వేర్చాలని మలిదశ ఉద్యమకారుడు రాపోలు నవీన్ అన్నా రు. ఉద్యమకారుల డిమాండ్ల సాధనలో భాగంగా మంగళవారం మండలంలోని జాన్ పహాడ్ దర్గా నుంచి పాదయాత్రను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పాదయాత్ర ఈ నెల 9న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ముగుస్తుందన్నారు. నియోజకవర్గ కేంద్రంలో ఫణిగిరిగుట్ట వద్ద నిర్మి స్తున్న ఇండ్లల్లో ఉద్యమ కారులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని, 10 లక్షల వరకు వైద్యసదు పాయం అందచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో నాయకులు రామస్వామి, ధనుంజయనాయుడు, ఇంజమూరిరాజేశ్, పెరుమాళ్ల సతీశ్, సీతారాములు శ్రీను పాల్గొన్నారు.

రైస్ మిల్లుల కాలుష్యం నుంచి కాపాడాలని వినతి

పొల్యూషన్ బోర్డు అధికారులకు వినతిపత్రం అందిస్తున్న కాలనీ ప్రజలు

కోదాడటౌన్, జన వరి 7 : రైస్ మిల్లుల నుంచి వెలువడే కాలుష్యం బారి నుంచి కాపాడాలని మున్సిపా లిటీ పరిధిలోని తమ్మర, లక్ష్మీపురం కాలనీ ప్రజలు మంగళ వారం కలెక్టర్, నల్ల గొండ పొల్యూషన్ బోర్డు అధికారులను కలిసి వినతిపత్రం అందించారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యాక్షుడు బొల్లు ప్రసాద్ మాట్లాడుతూ కోదాడ, ఖమ్మం, జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న లక్ష్మీ శ్రీనివాస రాధాకృష్ణ, రాజ్యలక్ష్మి, శ్రీ లక్ష్మీశ్రీనివాస ఇండస్ట్రీ, పార్‌బాయిల్డ్ రైస్ మిల్లుల నుంచి మురుగునీరు, బూడిద వ్యర్థ పదార్థాలతో తాము తీవ్ర ఇబ్బందులు పడుతు న్నామని, శ్వాస కోస సమస్యలు వస్తున్నాయని ఆరోపించారు. తాము మిల్లుల యజమాను లను కలిసి ఎన్నిసార్లు విన్నవించినా సమస్య పరిష్కరించడం లేదని మండి పడడారు. అధికా రులు కలుగజేసుకొని మిల్లులను మూసి వేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బొల్లు ప్రసాద్, సిరిపురపు హేమ, సట్టు వీరస్వామి, వెలిదే పద్మ, సాంబశివరావు పాల్గొన్నారు.

డప్పు కళాకారుల నూతన కమిటీ

ఎన్నిక అనంతరం నినాదాలు చేస్తున్న కమిటీ సభ్యులు

మఠంపల్లి, జనవరి 7 : మండల ఎమ్మార్పీ ఎస్ డప్పు కళాకారుల నూతన కమిటీని మంగళవారం ఎన్ను కున్నారు. అధ్యక్షుడిగా సత్తారపు శివమాదిగ, ఉపాధ్యక్షుడిగా గుండె పంగు గోపి, ప్రధాన కార్యదర్శిగా చడపంగు కృష్ణమాదిగ, అధికార ప్రతినిధిగా బచ్చలకూరి నగేశ్ మాదిగ, కోశాధి కారిగా శాంతికుమార్‌మాదిగ ఎన్నికయ్యారు. వీరిని కళాకారుల జిల్లా ఇన్‌చార్జి కోట వీరస్వామి ఆధ్వర్యంలో ఎన్నుకన్నారు. కార్యక్రమంలో ఇరుగు ప్రభుమాదిగ, వెంకటేశ్వర్లు, ఆదినారా యణ, నందిపాటి సైదులు, జయరాజు, వీరబాబు తదితరులున్నారు.

లక్ష డప్పుల రథయాత్రకు తరలిన మండల నేతలు

నేరేడుచర్లలో రథయాత్రను ప్రారంభిస్తున్న మల్లయ్య

నేరేడుచర్ల, జనవరి 7 : సూర్యాపేటలో నిర్వహించే వెయ్యి గొంతులు, లక్ష డప్పుల రథయాత్రను మంగళవారం నేరేడు చర్లలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇంజమూరి మల్లయ్య జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏబీసీడీ వర్గకరణే సంఘం అంతిమ లక్ష్యం అన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎడవల్లి చంద్రయ్య, వడ్లమూడి ఉపేందర్, పల్లె పంగునాగరాజు, దోరేపల్లి వెంకటేశ్వర్లు, మందకాంతయ్య, నందిపాటి హిందూజ తదితరులున్నారు.

మేధావుల సంఘీభావ సభకు తరలిరావాలి : వెంకటేశ్వర్లు మాదిగ

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎంఈఎఫ్ కార్యదర్శులు

కోదాడటౌన్, జన వరి 7 : ఎస్సీ వర్గీకరణ అమలుకై ఈ నెల 11న హైదరాబాద్ లోని ఓయూలో జరిగే మేధావుల సంఘీభావ సభను విజయవంతం చేయాలని మాదిగ ఉద్యోగుల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు మాదిగ పిలుపునిచ్చారు. పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహం వద్ద మంగళవారం సంఘీభావ సభకు సంబంధిం చిన కరపత్రాలను ఉద్యోగ సంఘ నాయకులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్ర మంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏపూరి పర్వతాలు, పిడమర్తి సైదులు, జిల్లా ఉపాధ్యక్షుడు చేకూరి రమేశ్, బొల్లి కొండ కోటయ్య, నందిగామ ఆనంద్, పులి నరసింహారావు పాల్గొన్నారు.

రుణమాఫీ పూర్తిస్తాయిలో చేయాలి : సీపీఐ

తాసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సీపీఐ నాయకులు

గరిడేపల్లి, జనవరి 7 : రాష్ట్ర ప్రభుత్వం అగస్టు 15నాటికే రుణ మాఫీ చేస్తామని ప్రక టించి నేటికీ పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయక పోవడం బాధా కరమని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో సీపీఐ మండల కమిటీ ఆధ్వ ర్యంలో తాసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించి తాసీల్దార్ బండ కవి తకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యుడు కడియాల అప్పయ్య, ఎడ్ల అంజిరెడ్డి, చేవ వెంకన్న, కుందూరు వెంకట్‌రెడ్డి, పోకల ఆంజనేయులు, షేక్ నబీసాహెబ్, సైదులు తదితరులున్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయం : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

మునగాల, జనవరి 7 : విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పాఠశాలలు బలో పేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నానని ఉపా ధ్యాయ ఎమ్మెల్సీ అలు గుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఆదర్శ, జడ్పీహెచ్ఎస్ పాఠశాలల్లో మంగళ వారం ఆయన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కేపి మంగ, ధనమూర్తి, ఎంఈఓ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ బూర సైదయ్య గౌడ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తపాలా బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : సైదులు

మునగాల, జనవరి 7 : తపాలా శాఖ జీవిత బీమా పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జీవిత బీమా అభివృద్ధి జిల్లా అధికారి జింజిరాల సైదులు అన్నారు. మండల పరిధిలో కొక్కిరేణి గ్రామంలో మంగళవారం శాఖ ఆధ్వర్యంలో బీమాపై అవగాహన ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో దయాకర్, నరహరి, సునీల పాల్గొన్నారు.

చిలుకూరు : మండల పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ శ్రీనివాస్‌చారి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన లారీ ఓనర్లు, డ్రైవర్లు, గ్రామ పెద్దలు కలసి మంగళవారం శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు రూ.45 వేలు ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లా ఉపేందర్, గన్నా అజయ్, సత్యనారాయణ, వీరయ్య, ఆది, సురేశ్, సైదులు పాల్గొన్నారు.

రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ : బీఆర్ఎస్

చిలుకూరులో మాట్లాడుతుపన్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జానకీరామాచారి

చిలుకూరు, జనవరి 7 : ఎన్నికల్లో అమలు కాని హామీలచ్చి అధికా రంలోకి రాగానే రైతు లను కాంగ్రెస్ పార్టీ నట్టేట ముంచిందని బీఆర్ఎస్ మండలాధ్య క్షుడు అక్కినేని జానకీరా మాచారి విమర్శించారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు రూ.2లక్షల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పి నేటి వరకు పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయలేదని ఆరోపిం చారు. రైతుబంధు కింద ఎకరానికి రూ.15 వేలు ఇస్తామని చెప్పి, నేడు రూ.12వేలు ఇస్తా మని అనడం వారి చేతగాని తనానికి నిదర్శన మని విమర్శించారు. ఈ ఏడాది రెండు పంట లకు ఒకేసారి రైతుబంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హామీలను అమలు పర్చడంలో కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయిలో విఫలమైంద న్నారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అంబాల రాంబాబు, సహకార సంఘం చైర్మన్ అల్సకాని జనార్దన్, నాయ కులు కస్తూరి నర్సయ్య, దొడ్డా సురేశ్‌బాబు, భట్టు శివాజీనాయక్, షేక్ జానిమియా, తాళ్లూరి శ్రీను, కొండా అన్నపూర్ణ, పాషా, శ్రీను పాల్గొన్నారు.

రైతులను నమ్మించి మోసం చేసిన ప్రభుత్వం : మల్లయ్య

నూతనకల్ : మోసపూరిత మాటలతో రైతాంగాన్ని సీఎం రేవంత్‌రెడ్డి నమ్మించి మోసం చేశారని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలా గైనా గెలువాలనే ఆశతో అమలే కాని హామీ లిచ్చి ఇప్పుడు చేతకాక రైతు భరోసా కోతలతో పాటు ప్రతి పథకాన్ని కాలరాసే పన్నాగం చేస్తున్నారని మండి పడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ సర్పంచ్‌లు చూడి లింగారెడ్డి, కోంపెల్లి రాంరెడ్డి, నాయకులు బత్తుల సాయిల్‌గౌడ్, గాడ్దుల లింగరాజు, మొగుళ్ల వెంకన్న, బత్తుల విద్యాసాగర్, ఉప్పుల వీరుయాదవ్, విజయ్, రేసు వెంకటేశ్వర్లు, కనకటి మహేశ్ ఉన్నారు.

తిరుమలగిరి మున్సిపల్ సమావేశం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్, చిత్రంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

తిరుమలగిరి, జన వరి 7 : మున్సిపాలి టీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మున్సిపాలిటీ సాధా రణ సమావేశానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌తో కలిసి మంగళవారం ఆయన హాజరై మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే గెస్ట్ హౌస్‌లో 15 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ ఎఫ్ చెక్కులను అందించారు.

అవగాహనతో ఒక ప్రాణమైనా కాపాడాలి : ఆర్టీఓ సురేశ్‌రెడ్డి

సూర్యాపేట టౌన్ : మాట్లాడుతున్న ఆర్టీఓ సురేశ్‌రెడ్డి

సూర్యాపేటటౌన్, జనవరి 7 : రోడ్డు రవాణా జాగ్రత్తలపై అవగాహన పెంచుకొని ఒక్క ప్రాణమైన మనం కాపాడుకోగలగాలని ట్రాన్స్‌పోర్టు జిల్లా అధి కారి సురేశ్‌రెడ్డి అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా ఫోర్ వీలర్, లైట్ మోటార్ వెహికిల్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక హైటెక్ బస్టాండ్ వద్ద, ఐఎన్‌టీయూసీ లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వేర్వేరుగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. గతేడాది రాష్ట్రంలో లక్షా 78వేల మంది రోడ్డు ప్రమా దాల్లో ప్రాణాలు కోల్పోగా 6లక్షల మంది దివ్యాంగులుగా మారినట్లు తెలిపారు. కార్యక్ర మంలో కాసాని పాపన్నగౌడ్, ఏవీఐలు సతీ శ్‌కుమార్, విక్రమ్‌రెడ్డి, తెలంగాణ క్యాబ్ డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు పెరు మాళ్ల ప్రవీణ్, జంగం మహేశ్, షారూఖ్, ముజ్జుబాయ్, కప్పల ఉపేందర్, బాలూనా యక్, కోడి సైదులు, బడుగుల చంద్రశేఖర్, మొండికత్తి వెంకన్న పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా నియామాలపై అవగాహన

కోదాడటౌన్ : జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మండల పరిధి లోని నల్లబండగూడెం వద్ద గల అంతరాష్ట్ర రవాణా శాఖ చెక్‌పోస్టు వద్ద వాహనాదరులు, డ్రైవర్లకు అధికారులు పువ్వులు అందించి అవ గాహన కల్పించారు. కార్యక్రమంలో రవాణా శాఖ జిల్లా అధికారి సురేశ్‌రెడ్డి, ఎంవీఐ షేక్ రాజ మహమ్మద్, కే. శ్రీనివాస్, ఏఎంవీఐ సాయి ప్రసాద్, కానిస్టేబుళ్లు చిన్నిబాబు, దేవేందర్, జానకిరామ్ పాల్గొన్నారు.

భద్రతా నియమాలు పాటించాలి : ఎస్ఐ నరేశ్

గరిడేపల్లి /హుజూర్‌నగర్ /నాగారం : స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ చలికంటి నరేశ్ రోడ్డు భద్రతా వారోత్సవాలపై అవగాహన కల్పించారు. హుజూర్‌నగర్ పట్టణంలోన కొత్త బస్టాండ్‌లో వాహనదారులకు రోడ్డు భద్రత, హెల్మెట్ వాడకంపై ఎస్ఐ ముత్తయ్య అవగాహన కల్పించారు. నాగారం మండల పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట – జనగాం 365బీ జాతీయ రహదారిపై డ్రైవ ర్లకు రోడ్డు భద్రతా నియమాలపై సీఐ రఘు వీర్‌రెడ్డి అవగాహన కల్పించారు.

ప్రమాదాల నివారణపై ఐఓసీఎల్ మాక్ డ్రిల్

మాక్ డ్రిల్ చేస్తున్న ఐఓసీఎల్ సిబ్బంది

సూర్యాపేట రూరల్, జనవరి 7 : ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో మంగళ బవారం మండల పరి ధిలోని కాసరబాద గ్రామ సమీపంలో ప్రమాదాల నివారణపై మాక్ డ్రిల్ నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి డీఎస్పీ రవి, అగ్నిమాపక జిల్లా అధికారి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథు లుగా హాజరయ్యారు. ఆయిల్ పైపులైన్లు వెళ్లే గ్రామాల్లో ప్రమాదాలు చోటు చేసుకుంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలో సిబ్బంది ప్రయోగాత్మకంగా వివరించారు. ఐఓసీఎల్ ఇన్‌చార్జి గోపాల కృష్ణమూర్తి మాట్లాడుతూ పైప్‌లైన్ దొంగతనాలు, ఇతర నేర కార్యకలాపాలను నివారించేం దుకు కృషి చేసిన సిబ్బందికి రివార్డులు అందించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి, రూరల్ సీఐ రాజశేఖర్, ఐఓసీఎల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సైకాలజిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా రాజశేఖర్

చారుగండ్ల రాజశేఖర్

చింతలపాలెం/కోదాడ టౌన్, జనవరి 7 : సైకాలజిస్ట్ తెలంగాణ అసో సియేషన్ జిల్లా అధ్యక్షుడిగా మండంలోని దొండ పహాడ్ గ్రామానికి చెందిన చారుగండ్ల రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్ని కైనట్లు మంగళవారం రాష్ట్ర అధ్యక్షుడు మోతుకూరి రాంచందర్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాజానికి ఇబ్బందికరంగా ఉండే సమ స్యల పట్ల అవగాహన తరగతులు నిర్వహించి చెడును నిర్మూలించడానికి కృషి చేస్తామని వారు తెలిపారు.

క్షయ వ్యాధిని నివారించవచ్చు : శ్రీనివాస్

పెన్‌పహాడ్, జనవరి 7 : క్షయ వ్యాధి నివారించదగినేదనని ఎంపీహెచ్ఈఓ భూతరాజు శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని మాచారం గ్రామం లోని గ్రామ పంచాయతీ వద్ద మంగళ వారం క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షల(ఎ సీఎఫ్) క్యాంపును ఆయన నిర్వహించి మాట్లాడారు. రెండు వారాల కంటే ఎక్కువ రోజులు దగ్గు, సాయంత్రం వేళల్లో జ్వరం, ఏ కారణం లేకుండా బరువు తగ్గడం, ఆకలి లేక పోవడం వంటి లక్షణాలు కనిపిస్తే కళ్లె పరీక్ష, ఛాతి ఎక్స్‌రే ద్వారా వ్యాధిని నిర్ధారించవచ్చా న్నారు. ఈ క్యాంపులో 60 సంవత్స రాల పైబడిన షుగర్ వ్యాధి లక్షణాలున్న 24మంది నుంచి నమూనాలు సేకరించి ల్యాబ్‌నకు పంపినట్లు తెలిపారు. కార్య క్రమంలో ఎంపీహెచ్ఎస్ సైదులు, జానకమ్మ, లింగరాజు, వీరమ్మ, దుర్గ భవాని, కవిత, వెంకటరమణ, పద్మ, సుజాత, భద్రమ్మ పాల్గొన్నారు.

సీపీఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి : గోపి

సూర్యాపేటటౌన్, జనవరి 7 : ఈ నెల 25 నుంచి 28వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే సీపీఎం రాష్ట్ర 4వ మహాస భలను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట గోపి పిలుపునిచ్చారు. స్థానిక ఎంవీఎన్ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన పార్టీ టూ టౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లా డారు.

మఠంపల్లి : సంగారెడ్డి పట్టణంలో ఈ నెల 25 నుంచి 28వరకు జరిగే సీపీఎం రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయా లని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు భూక్యా పాండునాయక్, మండల కార్యదర్శి మాళో తు బాలూనాయక్ పిలుపునిచ్చారు. మండ ల కేంద్రంలో మంగళవారం మహాసభ కర పత్రాలను వారు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సయ్యద్ రన్‌మియా, పొడిశెట్టి రాము, ఎం.రాజు, జయరాజు తదితరులున్నారు.

చైనా మాంజా ప్రమాదకరం : ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

సూర్యాపేటటౌన్, జనవరి 7 : సంక్రాంతి పండుగ సందర్భంగా పతంగులు ఎగురవే యడానికి ఉపయోగించే చైనా మాంజా ప్రమాదకరమని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నైలాన్, సింథటిక్‌తో తయారు చేసిన చైనా మాంజా వాడి, పడేయడం వల్ల ప్రజలతో పాటు పక్షులకు ప్రమాదాలు వాటిల్లే అవకా శాలు ఉన్నట్లు తెలిపారు. జిల్లాలో చైనా మాంజా విక్రయాలు, వినియోగాలపై దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు. ఈ మాంజాను నిల్వ ఉంచినా, తయారు చేసినా, విక్రయించినా వారిపై చట్ట ప్రకారం చర్యలుంటాయని హెచ్చరించారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

ఆత్మకూర్.ఎస్, జనవరి 5 : మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6, 7, 10వ తరగతుల్లో మిగిలిన సీట్లను భర్తీ చేయడానికి గాను ఈనెల 6 నుంచి 28వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసు కోవాలని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ మంగళ వారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 4 నుంచి హాల్ టికెట్‌లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, ఏప్రిల్ 13న ఎంట్రన్స్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తు కోసం ఓసీ విద్యార్థులకు రూ.200, బీసీ, ఎస్సీ, ఎస్టీ, పీహెచ్‌సీ, ఈడబ్ల్యూసీ విద్యార్థులు రూ.125 చెల్లించి http//telangana ms.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవా లని ఆయన సూచించారు.

గరిడేపల్లి ఆదర్శ పాఠశాలలో..

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి ఆదర్శ పాఠశాలలో 2025–26విద్యాసంవ త్సరానికి గాను 6 నుంచి 10వ తరగతిలో ప్రవేశాలకు ఈనెల 6వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు లను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డా జె.ప్రసన్నకుమారి మంగళవారం ఒక ప్రకట నలో తెలిపారు. ఏప్రిల్ 13న ప్రవేశపరీక్ష ఉంటుందన్నారు. 6వ తరగతి వారికి ఉదయం 10 నుంచి 12గంటల వరకు, 7వ తరగతి నుంచి 10వ తరగతి వారికి మధ్యాహ్నం 2 నుంచి 4గంటల వరకు పరీ క్షలను గడ్డిపల్లి మోడల్ స్కూల్‌లో నిర్వహిం చనున్నట్లు పేర్కొన్నారు.

పసునూరు మోడల్ స్కూల్‌లో..

నాగారం : మండలంలోని పసునూరులో 6నుంచి 10వ తరగతి ప్రవేశాలకు దరఖా స్తులను ఈ నెల 6 నుంచి ఫిబ్రవరి 28 వరకు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా మాత్రమే చేసుకోవాలని, 6వ తరగతిలో 100సీట్లు, 7–10 తరగతుల్లో ఖాళీ సీట్లను ప్రవేశ పరీక్ష ద్వారా భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వివరాలకు 94923 62945, 93981 09152 నంబ ర్లను సంప్రదించాలని సూచించారు.

ఇంటర్ పరీక్ష ఫీజు చెల్లింపునకు ఈనెల 16 వరకు గడువు

నేరేడుచర్ల, జనవరి 7 : ఇంటర్మీడియట్ విద్యార్థులకు మార్చి నెలలో జరిగే పరీక్షలకు రూ.2500 జరిమానాతో ఈ నెల 16వ తేదీ వరకు ఫీజు చెల్లించుకునే అవకాశం ఉందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌చారిజ ప్రిన్సిపాల్ వెంకటరమణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు చెందిన రెగ్యులర్, సప్లిమెంటరీ విద్యార్థులు అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని కోరారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

అర్వపల్లి, జనవరి 7 : మండల పరిధి లోని జాజిరెడ్డిగూడేనికి చెందిన పలువురు బాధితులకు మంగళవారం ఎమ్మెల్యే మందుల సామేలు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మధుకర్ రెడ్డి, సోమయ్య, వెంకటేశ్వర్లు, సురేందర్ రెడ్డి ఉన్నారు.

పాలకవీడు : మండలంలోని గుండెబో యినగూడెం గ్రామంలో భూత రాజు నాగ లక్ష్మి కుటుంబ సభ్యులకు రూ.60 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మాజీ ఎంపీపీ గోపాల్ మంగళవారం అందించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులున్నారు.

నేరేడుచర్ల : మండల పరిధిలోని రామా పురం గ్రామానికి చెందిన వేముల బాలుకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును మున్సి పల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్ అందిం చారు.

చివ్వెంల : అరెస్ట్ అయిన అనంతరం పోలీస్ స్టేషన్‌లో హమాలీలు

పెరిగిన కూలి రేట్ల జీఓను విడుదల చేయాలి : వెంకటేశ్వర్లు

చివ్వెంల, జనవరి 7 : సివిల్ సప్లయ్ హమాలీల పెరిగిన రేట్ల జీఓను వెంటనే విడు దల చేయాలని ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరే షన్ రాష్ట్ర కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని గోదామ్ వద్ద మంగళవారం నిర్వహించిన సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిరసన వ్యక్తం చేస్తున్న హమా లీలకు సివిల్ సప్లయ్ డీఎం ఎన్ఎస్ ప్రసాద్, డీటీ నాగలక్ష్మి, ఎస్ఐ మహేశ్వర్ నచ్చజెప్పినా వినకపోవడంతో పోలీసులు కూలీలతో పాటు, కార్మిక నాయకులను అరెస్ట్ చేసి స్టేష న్‌కు తరలించారు.కార్యక్రమంలో పీఎన్ఎం జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, హమాలీ సంఘం అధ్యక్షుడు ఏర్పుల అమ్మయ్య, ఏసు, నవీన్, రాంబాబు, నాగరాజు, వరుణ్, లక్ష్మణ్, వీరన్న, రమేశ్, రవి, వరప్రసాద్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : సివిల్ సప్లయ్ హమాలీలకు పెంచిన కూలీ రేట్ల జీఓను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మండల కేంద్రంలోని గోదామ్ ఎదుట యూనియన్ అధ్యక్షుడు బొంకూరి ఎల్లయ్య ఆధ్వర్యంలో కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం 8వ రోజుకు చేరుకుంది. ఈమేరకు హమాలీలను పోలీ సులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలిం చారు. వారి దీక్షకు బీఆర్ఎస్ పార్టీ మండలా ధ్యక్షుడు తాటికొండ సీతయ్య సంఘీభావం తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో యూని యన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొంకూరి శ్యాంసుందర్, మల్లెపాక వెంకన్న పాల్గొ న్నారు.

100 శాతం ఉత్తీర్ణతే లక్ష్యం • ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి భీంసింగ్

విద్యార్థినితో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి భీంసింగ్

సూర్యాపేట అర్బన్, జన వరి 7 : ప్రభుత్వ కళాశా లల విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా 90 రోజుల ప్రణాళికను పక డ్బందీగా అమలు చేయా లని ఇంటర్మీడియట్ బోర్డ్ జాయింగ్ సెక్రటరీ, ఉమ్మడి జిల్లా జూనియర్ కళాశాలల ప్రత్యేక అధికారి భీంసింగ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగ ళవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి మాట్లాడారు. అధ్యాపకులు, విద్యార్థులకు సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆయన వెంట ఇంటర్మీడి యట్ జిల్లా అధికారి భాను నాయక్, ప్రిన్సిపాల్ పెరుమాళ్ల యాదయ్య, అధ్యాపకులు ప్రసాద్, వాసు, సైదులు, నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి : చైర్‌పర్సన్ అన్నపూర్ణ

శిక్షణ కార్యక్